వెల : రూ. 5



దళిత బహుజన విప్లవ వీరుడు
సర్దార్ సర్వాయి పాపన్న




గౌడ్ చరిత్ర అధ్యయన కేంద్రం
హైదరాబాద్. 9849112799

చేప మందు వివాదం


జనం లేని 'విజ్ఞాన' వేదిక కు దళిత బహుజనుల నూటొక్క ప్రశ్నలు?

కొంపెల్లి వెంకట్ గౌడ్
ఎ.దుర్గాప్రసాద్
ఎ. కిరణ్ కుమార్ గౌడ్

www.eTelangana.org



చేపమందు ఇస్తున్న శ్రీ బత్తిని హరినాథ్ గౌడ్



బత్తిని సోదరులు : విశ్వనాథ్ గౌడ్, శివరాం గౌడ్, సోమలింగం గౌడ్ (కూర్చున్నవారు)
ఉమామహేశ్వర్ గౌడ్, హరినాథ్ గౌడ్ (నిల్చున్నవారు)

మా మాట

బత్తిన గౌడ్ సోదరులు 1845 నుండి ప్రతి సంవత్సరం మృగశిర కార్తెలో ప్రజలకు ఉచితంగా వంశ పారవపర్యంగా చేప మందు పంపిణీ చేస్తున్నారు. ఈ 160 సంవత్సరాల కాలంలో చేప మందు తీసుకున్న కోట్ల మందిలో యే ఒక్కరూ ఫిర్యాదు చేయలేదు. ఈ మందు తీసుకోవడం వలన జబ్బు పెరిందని గాని, సైడ్ ఎఫెక్ట్స్ వచ్చాయని గాని ఎవరూ అనలేదు.

ఒకానొక సందర్భంలో రుషివర్యులు బత్తిని రామన్న గౌడ్ చేప పిల్లలు కొనడానికి తన ఇల్లును అమ్మారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇప్పటికీ స్వంత ధనాన్ని ఖర్చుచేస్తున్నారు. దేశంలో ప్రసిద్ధిగాంచిన ల్యాబొరేటరీలు అన్ని పరీక్షలు జరిపి బత్తిని గౌడ్ సోదరులకు అనుకూలంగా రిపోర్ట్‌లు ఇవ్వడం కొసమెరుపు.

ఎలాంటి హాని లేని చేప మందు గురించి జన 'విజ్ఞాన' వేదిక ఎందుకు అభ్యంతరం చెబుతున్నది? లక్షలు ఖర్చుపెట్టి ఎందుకు గౌడ్‌ల మీద దుష్ప్రచారం చేస్తున్నది? వేదిక కార్యక్రమాలు గమనిస్తే కొన్ని అనుమానాలు, ప్రశ్నలు రేకెత్తుతున్నాయి.

www.eTelangana.org

1. ప్రజలకు యింకే సమస్యలు లేనట్టు చేపమందును టార్గెట్ చేస్తున్నారంటే అస్తమా మందులు తయారు చేసే మల్టీ నేషనల్ ఫార్మా కంపెనీల నుంచి ముడుపులు తీసుకున్నారా?

2. అగ్రవర్ణ, శూద్ర అగ్రకులాల ఆధ్వర్యంలో అస్తమా కంపెనీల స్థాపన కోసం జరుగుతున్న కుట్రనా?

3. బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల ప్రకృతి విజ్ఞానాన్ని అణచివేసే సామ్రాజ్యవాదుల పన్నాగమా?

ఈ పుస్తకం ప్రధాన వుద్దేశం ప్రజలను పట్టిపీడిస్తున్న నూటొక్క సమస్యలను పక్కనబెట్టి ఎలాంటి హాని చేయని, వ్యాపారం కాని,ప్రకృతి వైద్యాన్ని పక్కదారి పట్టించే కుట్రలు మానుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జన విజ్ఞాన వేదిక నిజాయితీని నిరూపించుకోవాలనుకుంటే ముందు మేం సంధించిన నూటొక్క ప్రశ్నల (సమస్యలు) పరిష్కారం కోసం పనిచేసి, సమస్యలన్నీ పరిష్కారం అయిన తర్వాత నూటరెండో ప్రశ్న చేపమందు 'శాస్త్రీయత' గురించి మాట్లాడదాం. ఈ సమస్యల పరిష్కారం చేసే దమ్ము మీకు లేకపోతే చేపమందు తిని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

1 ఆర్యజాతి తన ఆధిపత్య స్థాపనలో భాగంగానే మూలవాసులను వర్ణ, కుల విభజన చేసి, శూద్ర కులాలకు విద్యను దూరం చేయడం కోసం నాలుకలు కోసి, చెవుల్లో సీసం పోసిన బ్రాహ్మణ వ్యవస్థను, తొలినాళ్ళలోనే విద్య, రాజ్య వ్యవస్థ, ఆర్థిక రంగాలను ఆక్రమించుకున్న మూడు అగ్రవర్ణాలు వేల బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల చేత చాకిరీ చేయించుకుని విద్య, ఉపాధి, రక్షణ, ఆర్థిక బలాన్ని అందకుండా చేసిన కుట్రలు నిజం కాదా?

2 సమాజపు అవసరాల మేరకు పుట్టిన దళిత బహుజన విజ్ఞానంలో వున్న నేటి సమాజానికి పనికి వచ్చే అనేక ఆధునిక విషయాలు-నగర రాజ్యాలు, వస్తు మార్పిడి తదనంతర సహజీవనంలో పనికొచ్చే వృత్తి పరమైన పనిముట్ల తయారీ విజ్ఞానాన్ని ఆక్రమించిన అగ్రవర్ణ, అగ్రరాజ్య సామ్రాజ్యవాద పరిణామ క్రమంలో దోపిడి గురించి ఏనాడైనా ఆలోచించారా?

3 దళిత బహుజన విజ్ఞాన సంపదైన ప్రకృతి వైద్యం, మానవునికి మానసిక, శారీరక శక్తి నిచ్చే సురా పానాన్ని కనిపెట్టిన గౌడ్‌ల ప్రకృతి శాస్త్ర విద్య, వాయిద్య, నాట్య, జానపద సంగీత, చేనేత, హిప్నాటిజం-మెస్మరిజం కనిపెట్టిన కాటిపాపలు, ఆదివాసుల విలువిద్య-ఖడ్గ విద్యలు,ఎరుకలు చెప్పే కాలజ్ఞానం, ముదిరాజ్‌ల ఫలసాయం(పండ్ల తోటలు,వనాల పెంపకం) బెస్తల జలసాయం, కాపుల వ్యవసాయం, సంగీత,నృత్యకారులైన భోగం వాళ్ల కళా సంప్రదాయాలు, కుమ్మరి, చాకలి, వడ్రంగి వంటి

www.eTelangana.org

వారి విజ్ఞాన సంపదను కొల్లగొడుతూ మానవ జీవనంలో ప్రమాద కరమైన అగ్రవర్ణ,అగ్రకుల ఆధ్వర్యంలో వున్న యంత్ర సంస్కృతిని, కాలుష్యాన్ని నింపే ప్లాస్టిక్ ప్రపంచంలోకి తోసేసిన నేటి సోకాల్డ్ సైన్స్ మీకెందుకు ముద్దనిపిస్తుంది?

4 మీరు దేనినైతే 'సైన్స్' అంటున్నారో సైన్స్ కాదనే సంగతి మీకు తెలుసా?

5 భావితరాలకు విద్యనందించే క్రమంలో సిలబస్ తయారుచేసే నిర్ణాయక స్థానంలో మూడు అగ్రవర్ణాలు, శూద్ర అగ్రకులాలు తిష్టవేసి దళిత బహుజన వీరుల చరిత్ర, సంస్కృతి, జీవన విధానాలను ఎందుకు సిలబస్‌లో చేర్చడం లేదో కారణాలు చెబుతారా?

6 యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్ళల్లో ఏయే వర్ణాలు, కులాల ఉద్యోగులు ఎంత మంది వున్నారో లెక్కలు తీసి, సమీక్షించి, సామాజిక, ప్రాంతీయ వాస్తవ స్థితిగతిని ప్రజలకు చెప్పవలసిన బాధ్యతను మీరెందుకు చేపట్టడం లేదు?

7 విద్య ఆధునీకరణ పేరుతో వివిధ రాజకీయ పార్టీల అనుబంధంగా ఏర్పడిన విద్యార్థి సంఘాల నాయకులు ఏయే వర్ణం, కులానికి చెందిన వారో వారిని నడిపిస్తున్న పార్టీ నాయకులు ఏయే వర్ణ, కులానికి చెందిన వారో బయటపెట్టరెందుకని?

8 యూనివర్సిటీ, కాలేజీలు, స్కూళ్ళల్లో పనిచేసే సిబ్బంది సంఘాల నాయకులు యే పార్టీ ఆధ్వర్యంలో పనిచేస్తున్నారో, నాయకులు యే వర్ణ, కుల సమాజానికి చెందిన వారో మీకు తెలియదా? తెలిసినా చెప్పరా?

9 సమసమాజ నిర్మాణం కోసం ఏర్పడిన రాజ్యాంగ వ్యవస్థ కులాలను గుర్తించి రిజర్వేషన్‌ను కల్పించింది. ఆ రిజర్వేషన్లు పొందుతున్న వారు, తమ కులాల చరిత్రను విశ్వవిద్యాలయాల్లో పెట్టించకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పగలరా?

10 మాతృభాష పేరిట తెలుగుకు అగ్రాసనం వేస్తూ ఇంగ్లీష్ భాషను ఎస్‌సి ఎస్‌టి బిసి కులాలకు అందకుండా ఆయా కులాలు సామాజిక, ఆర్థిక, విద్యారంగాలలో ఎదగకుండా చేస్తున్న అగ్రవర్ణ, శూద్ర అగ్రకుల భావజాలాన్ని ప్రశ్నించరెందుకు?

11 విద్య అనేది మానవుని ఆలోచనా విధానం అభివృద్ధి చెంది ప్రజాస్వామికంగా జీవించడానికా లేక యథాతథ వాదాన్ని పెంచి పోషించడానికా?

12 భారతదేశంలో ప్రజల జీవన విధానంలో ప్రధాన భూమిక పోషించేది మతమా? కులమా? తేల్చిచెప్పండి?

13 మతం అనేది సకలజన హితాన్ని కోరేదే అయితే జీవన విధానంలో మూడు అగ్రవర్ణాలు, శూద్ర అగ్రకులాలే ఆధిపత్యంలో వుండటానికి గల కారణాలు చెప్పండి?

14 భారతదేశంలో క్రైస్తవ మతజీవన విధానం విశ్వమానవ ఐక్యతను చాటిచెప్పేదే అయితే కమ్మ క్రిస్టియన్, దళిత క్రిస్టియన్, రెడ్డి క్రిస్టియన్ సంఘాలు పెట్టడానికి వెనుక గల బాగోతం ఏమిటి?

15 ఇస్లాం మతం ముస్లిం ఐక్యతను పెంపొందించేదే అయితే సున్ని, షియా, పఠాన్ వంటి తెగల మధ్య మారణహోమం ఎందుకు జరుగుతున్నదో ఆలోచించారా?

www.eTelangana.org

16 హిందూమతం ప్రపంచ ప్రజలందరిని ఐక్యం చేసేదే అయితే హిందూమతం ఒక్క ఇండియాకే ఎందుకు పరిమితం అయిందో గ్రహించారా? గ్రహిస్తే ఎందుకు జనానికి చెప్పరు?

17 మతం పేరుతో సమాజ జీవనానికి ఉపయోగపడే ఎలాంటి శ్రామిక, వస్తువుత్పత్తి చేయకుండా ప్రకృతి వైపరీత్యాలు, సాంఘిక అసమానతల కారణంగా మానసికంగా కుంగిపోతున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాల ప్రజలను మరింత కుంగదీస్తూ దైవం పేరుతో పరాన్నభుక్కులుగా జీవిస్తున్న అర్చక, పూజారి వ్యవస్థ కుట్రను బయట పెట్టవలసిన కర్తవ్యాన్ని మీరు ఎందుకు నిర్వర్తించడం లేదు?

18 ఎల్లమ్మ, మైసమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, సమ్మక్క-సారక్క, కాటమయ్య, జాన్‌పహడ్ సైదులు, లింగమయ్య, లతీఫ్‌సాబ్, కొమురెల్లి మల్లన్న, వేములవాడ రాజన్న, బీబీ నాంచారమ్మ వంటి దళిత బహుజన వీరులు, దేవతలను, ఆదరణ పొందుతున్న గుళ్ళను బ్రాహ్మణులు ఆక్రమించే సాంస్కృతిక దోపిడీ మీ ఎర్ర కళ్లకు ఎందుకు కనబడదు?

19 దళిత బహుజనుల భక్తి భావం జీవన విధానంలో ఉపశమన ప్రక్రియ. అగ్ర వర్ణ, శూద్ర అగ్రకులాల భక్తిభావం ఆధిపత్య ధోరణి ఎందుకైంది?

20 దళిత బహుజన కులాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఐక్యంచేసే సాంస్కృతిక ఆశ్రిత, జానపద సాహిత్యాన్ని బ్రాహ్మణీకరించి, వారి ఐక్యతను దెబ్బతీసే కుట్రను ఎప్పుడైనా ప్రశ్నించారా?

21 మత విశ్వాసాల ముసుగులో దళిత బహుజన కులాలను మోసం చేస్తూ అగ్ర వర్ణ, శూద్ర అగ్రకులాలు తమను తాము పటిష్టం చేసుకుంటున్నది వాస్తవం కాదా?

22 భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా ప్రచారం చేస్తున్న మనుధర్మ శాస్త్రంలో స్త్రీకి ఇచ్చిన ప్రాధాన్యత ఏమిటి? దళిత బహుజన సంస్కృతిలో స్త్రీకి ఇచ్చిన గౌరవం ఏమిటి? బేరీజు వేసి ప్రజలకు వివరించే పని చేపట్టే ఉద్దేశం మీకు లేదా?

23 హిందూ మతంలో అగ్రవర్ణ,శూద్ర అగ్ర కుల వివక్ష లేకపోతే మానభంగాలు, స్త్రీల అణచివేత దళిత బహుజన కులాలవారే ఈ అకృత్యాలకు ఎందుకు బలి అవుతున్నారో కారణాలు వెతికి ప్రజలను ఎడ్యుకేట్ చేయాలనే జిజ్ఞాస మీలో ఎందుకు కొరవడింది?

24 చరిత్ర రచనలో అన్ని సామాజిక, రాజకీయ ఉద్యమాలలో దళిత బహుజన స్త్రీలు ఎదుర్కొంటున్న జరుగుతున్న వివక్ష మీ కంటికి కనబడదా?

25 చైతన్యం కలిగిన దళిత బహుజన స్త్రీలను చేతబడి, బాణామతి పేరుతో దహనం చేస్తున్న జరిపిస్తున్న అగ్రవర్ణ, శూద్ర అగ్రకుల కుతంత్రాలను బట్టబయలు చేసే బాధ్యత మీకు లేదా? స్త్రీ చైతన్యం పేరుతో జరుగుతున్న అన్ని సాంస్కృతిక, రాజకీయ ఉద్యమాలకు నాయకత్వం వహిస్తున్నది అగ్రవర్ణ , అగ్రకుల స్త్రీలు కాదా? ఆయా సంఘాలను అడ్డుపెట్టుకోవడం తమ వర్ణ, కుల ఆధిపత్యం కోసం కాదా?

www.eTelangana.org

26 కనీస వైద్య సదుపాయాలు లేక బస్సుల్లో, రోడ్లమీద, ఆసుపత్రి ఆవరణలో ప్రసవిస్తున్న స్త్రీలలో అత్యధికులు దళిత బహుజన స్త్రీలే ఎందుకు వుంటున్నారో ఎప్పుడైనా ఆలోచించారా?

27 బాల్య వివాహాలు, ఆడపిల్లలు పుడితే భర్తలు వదిలివేయడం, పురిట్లోనే చంపివేయడం, పిల్లల్ని పోషించలేక అమ్మివేయడం, తెలంగాణ జిల్లాల్లో లంబాడీతెగల్లో మాత్రమే ఎందుకు జరుగుతున్నాయో? నివారణ చర్యలు ఏమిటో అధ్యయనం చేయాలని మీకు తోచదా?

28 వైద్యశాస్త్రం పేరుతో సిజేరియన్లు, హిస్టరెక్టమీ ఆపరేషన్లు చేస్తూ దోచుకుంటున్న కార్పొరేట్ కల్చర్ కు వ్యతిరేకంగా నోరు ఎప్పుడైనా మెదిపారా?

29 నీతి, నైతికత పేరుతో దళిత బహుజన స్త్రీల మీద జరిగే మానసిక, సాంస్కృతిక దాడికి కారణమైన హిందుత్వ భావజాలాన్ని ప్రశ్నించే ధైర్యం మీకున్నదా?

30 గ్లోబలైజేషన్ కుట్రలో ఎయిడ్స్ పేరుమీద దళిత బహుజన స్త్రీల వెలివేత నిజం కాదా? వీరిలో అత్యధికులు దళిత బహుజన కులాలకు, నిరుపేద వర్గానికి చెందినవారే అన్నది జగమెరిగిన సత్యం కాదా?

31 గత కాలంలో రాచరిక వ్యవస్థ ఆర్థిక పరిపుష్టికి మూలాధారమైన ప్రాంతాలు నేడు వెనుక బడి ఉండడానికి గల కారణాలు, కుట్రలు బయటపెట్టే సాహసం చేయగలరా?

32 తెలుగునాట బౌద్ధం వెల్లివిరిసిన ప్రాంతాలు మాత్రమే వెనుకబడటానికి గల కారణం బ్రాహ్మణీయ కుట్రలో భాగం కాదా?

33 బిసి,ఎస్సి, ఎస్టి కులాలకు తెలంగాణ,ఆంధ్ర ప్రాంత ప్రజలకు సామాజిక చైతన్యం, రాజకీయ ప్రాతినిథ్యం వస్తుందనే కుట్రలో భయంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని వ్యతిరేకించడం అగ్రవర్ణ, అగ్రకుల కుట్రలో భాగం కాదా?

34 తెలుగునేలలో వెనుక బడిన తెలంగాణ, రాయలసీమ, కళింగాంధ్ర ప్రాంతాల్లో కూడా అగ్రవర్ణ, అగ్రకులాలే ఆర్థికంగా ఆధిపత్య స్థానంలో ఉండడానికి గల చారిత్రక నేపథ్యాలను ప్రజలకు వివరించగలరా?

35 పొట్టకూటి కోసం వలసలు దళిత బహుజన కులాల్లోనే ఎందుకు జరుగుతున్నాయో విశ్లేషించి కారణాలు బయట పెడతారా?

36 తెలంగాణ ప్రజలు ఉద్యోగాలలో నష్టపోతున్నా 610 జీవో అమలు కాకుండా చేస్తున్న కోస్తాంధ్ర అగ్రవర్ణ, అగ్రకుల రాజకీయ కుట్రలను బయట పెట్టే దమ్ము మీలో ఎందుకు లోపించింది?

37 ప్రైవేట్ పరిశ్రమలు ఏ కులాలవి? వీటిలో దళిత బహుజనుల ఉద్యోగులు, తెలంగాణ వాసులు ఎంతమంది వున్నారో లెక్క తేల్చండి?

38 సహజ వనరులు అత్యధికంగా యే ప్రాంతంలో ఉన్నాయి, ఆప్రాంతం వాసులకు వీటిమీద వున్న హక్కులు యేమిటి? దోపిడీ చేస్తున్నది యే ప్రాంతం వారు?

www.eTelangana.org

39 ప్రాంతీయ రాజకీయంలో కూడా అగ్రవర్ణ, అగ్రకులాలే ఆధిపత్య నాయకత్వ స్థానంలో వుండటం నిజం కాదా? దీనిపై మీ వైఖరి చెబుతారా?

40 వలసదారులైన అగ్రవర్ణ,అగ్రకులాలు తమ ఆస్తుల రక్షణ కోసం పార్టీలు, రక్షణ దళాలు ఏర్పాటు చేసుకుని, దళిత బహుజనులను మోసగించడం నిజం కాదా?

41 ట్యాంక్‌బండ్ వంటి పర్యాటక ప్రాంతంలో సమాజ మార్గదర్శకులుగా నిలబెట్టిన విగ్రహాల్లో తెలంగాణ వాసులు, దళిత బహుజనులు ఎంత మంది వున్నారో? వివక్ష మీకు కనబడలేదా?

42 గణజీవన విధానంలో మార్కెట్ సంస్కృతికి తావులేకుండా వస్తుమార్పిడి పద్ధతిలో స్వతంత్రంగా జీవిస్తున్న ప్రజలను వేల కులాలుగా విభజించి ఆధిపత్యం చెలాయిస్తున్న బ్రాహ్మణ కుట్రను ప్రజలకు ఎప్పుడు చెబుతారు?

43 బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలను కట్టుబానిసలుగా తయారుచేసి నియంత్రించిన బ్రాహ్మణ ఆధిపత్యం కొనసాగిస్తున్న మహాకుట్రను ఎప్పుడైనా ప్రశ్నించారా?

44 రాష్ట్రంలో అన్ని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక పార్టీలు, వేదికలకు అగ్రవర్ణాలు, శూద్ర అగ్రకూలాలే నాయకత్వ స్థానంలో ఉండటానికి గల కారణాలు కనిపెట్టరా?

45 కులం వెనుకబాటు తనాన్ని నిర్మూలించాల్సిందిపోయి కులాల్నే అణగదొక్కే చుండూరు, కారంచేడు, పదిరికుప్పం వంటి వాటి వెనుక వున్న శూద్ర అగ్రకుల దురహంకారాలను ఆపడానికి మీరేం చేశారు?

46 స్వయం పోషకాలైన బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులవృత్తులను ఆధునీకరించకుండా, ప్రోత్సహించకుండా చేయడం అంటే ఆయా కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాయకీయంగా ఎదగకుండా చేయడం ఆధిపత్య కుట్రకాదా?

47 కులం పేరుతో వెలివేయడం, దళిత బహుజన స్త్రీలను వ్యభిచారులుగా తయారుచేసే జోగినీ వ్యవస్థ, రెండు గ్లాసుల విధానం వంటి సాంఘిక అసమానతలు నేటికీ కొనసాగడాన్ని అనుసరించే అగ్రవర్ణ, అగ్రకులాల ఆధిపత్య భావజాలమే మీ శాస్త్రీయ విజ్ఞానమా ?

48 వర్గ దృక్పథం,వర్గపోరాటం, సమసమాజం ముసుగులో ఏర్పడిన కమ్యూనిస్ట్ పార్టీలలో నాయకత్వ స్థానంలో అగ్రవర్ణ, శూద్ర అగ్రకులాలే ఆధిపత్య స్థానంలో వుండటం నిజం కాదా? వీరు తమ కుల ఐడెంటిటీ తెలిపే కులనామాలు పెట్టుకుంటూ దళిత బహుజన కులాలను, కులనామాలు పెట్టుకోకుండా చేయడం బ్రాహ్మణీయ భావజాల కుట్రలో భాగం అవునా? కాదా? తేల్చి చెప్పరెందుకు?

49 అగ్రవర్ణ, అగ్రకులాల నాయకులు (కమ్యూనిస్ట్ అంటే బ్రాహ్మిణ్ + కమ్మ + రెడ్డి కులాలే నాయకత్వ స్థానాన్ని ఆక్రమించుకొంటున్నాయి) బిసి, ఎస్‌సి, ఎస్‌టి కుల వృత్తుల వారిని 'కార్మికులు' గా నామకరణం చేసి, కుల ఐడెంటిటీని దెబ్బతీసి లబ్ది పొందే వోటు బ్యాంకు రాజకీయాలు సంగతేమిటి?

50 ప్రజాస్వామ్యం ముసుగులో తెలుగునాట రెండు శూద్ర అగ్ర కులాలే రాజకీయంగా ఆధిపత్యం చేయడానికి గల కారణాలను ప్రజలకు విప్పి చెప్పే పని మీరు ఎప్పుడు మొదలు పెట్టేది చెప్పగలరా?

www.eTelangana.org

51 బిసి అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అని అర్థం. క్లాస్ (తరగతులు,వర్గాలు) అన్నప్పుడు ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ, శూద్ర అగ్రకులాలు కూడా బిసిలో వుండాలి. కానీ కేవలం బిసి కులాలే వున్నాయి. అలాంటప్పుడు బిసి అంటే బ్యాక్‌వర్డ్ కాస్ట్ అనకుండా క్లాస్ ఎందుకైంది? ఇది ఆయా కులాలకు కుల ఐడెంటిటీ లేకుండా చేసే బ్రాహ్మణీయ అణచివేత కుట్ర కాదా? ఈ కుట్ర ఫలించబట్టే నేటికీ బిసి సంఘాల నాయకులు కులం గురించి మాట్లాడటానికి జంకుతున్నారు. బిసి కులాల జనాభా లెక్కలు నేటికీ తెలియకపోవడం రాజకీయ అణచివేత కాదా?

52 దళిత బహుజన కులాల ఐక్య జీవన విధానమైన బౌద్ధాన్ని కుట్రతో బ్రాహ్మణీకరించి దశావతారాలలో కల్పిన వైనం మీ చారిత్రక భౌతికవాద దృష్టికి గోచరించదా?

53 దళిత బహుజన చరిత్రలైన జానపద కళారూపాలను బ్రాహ్మణీకరించి, వాస్తవ చరిత్రలు ఆయా కులాలకు తెలియకుండా మరుగున పెట్టి అణచివేయడం కౌటిల్య కపట నీతి కాదా?

54 దళిత బహుజన జీవన విధానాన్ని ప్రతిబింబించే పురాతన దేవుళ్ళను తక్కువ చేసి హిందుత్వ భావాజాలాన్ని పెంచిపోషించి అదే చట్రంలో దళిత బహుజన కులాలను వెలివేయడం అతి పెద్ద కుట్ర అనే సంగతి మీ దృష్టికి రాలేదా ?

55 సాహిత్యం, సినిమా, నాటకం, జానపదం, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా వంటి రంగాల మీద ఆధిపత్యం చలాయిస్తున్నది అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాలు కాదా?

56 ప్రజాదరణ కలిగిన దళిత బహుజన గుళ్ళను ఆక్రమించుకోవాలనే కుట్రలో భాగంగానే జంతుబలుల పేరుతో దళిత బహుజన జీవన సంస్కృతిని అవహేళన చేయడం మోస పూరితమైన చర్యలు కావా? మాంసాహారం తినే దళిత బహుజన సంస్కృతిలోకి చొరబడి నాశనం చేయాలని చూడడం కనీస మానవహక్కుల ఉల్లంఘన కాదా?

57 దళిత బహుజన కళారూపాలను నిర్లక్ష్యం చేసి, నాశనం చేస్తూ బ్రాహ్మణ అగ్రకులాల ఆధిపత్యంలో వున్న కళలను ప్రోత్సహించడం సాంస్కృతిక దోపిడీ కాదా ?

58 17వ శతాబ్దంలోనే దళిత బహుజన కులాలు ఏకమై పోరాడితే రాజ్యాధికారం స్థాపించవచ్చని నిరూపించిన (ఆ కాలానికి మార్క్స్ పుట్టలేదు) మొట్టమొదటి సామాజిక విప్లవవీరుడు సర్దార్ సర్వాయి పాపన్నతో పాటు ఎందరో దళిత బహుజన కులాల వీరుల చరిత్రలను భూస్థాపితం చేసిన, చేస్తున్న కుట్రలు చారిత్రక ద్రోహం కాదా?

59 స్థానిక భౌగోళిక సామాజిక పరిస్థితులకు యే మాత్రం సంబంధం లేని మార్క్స్ పేరుతో వర్గపోరాటం పేరుతో, వేలమంది దళిత బహుజన కులాల యువకులు చనిపోవడానికి కారకులైన అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల నాయకుల మోసాన్ని వెలికితీయవలసిన ఆవశ్యకతను మీరు గుర్తించారా?

60 స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న దళిత బహుజనుల చరిత్రలు ఎక్కడ? చరిత్ర రచనలో స్థానం నోచుకోని వీరి జీవితాలు కనుమరుగవడానికి జరిగిన కుట్రలను మీరు పరిగణనలోకి తీసుకోరా?

www.eTelangana.org

61 ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఎన్నో ప్రాణత్యాగాలు చేసిన దళిత బహుజన కులాల చరిత్రలు ఎక్కడ? తెలంగాణా సాయుధ పోరాట ఫలాలు యే వర్ణ, కులాలకు దక్కాయి? తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర రచనలో అగ్రకులాల ఆధిపత్య కుట్రను నిలదీసే పని మీరెందుకు చేయలేదు?

62 స్వాతంత్ర్యం పూర్వం, స్వాతంత్ర్యానంతరం అన్ని రాజకీయ పార్టీలకు అగ్రవర్ణ, అగ్రకులాలే నాయకత్వం వహించడం దళిత బహుజన అణిచివేతలో భాగం కాదా?

63 అన్ని రాజకీయ పార్టీలలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలను ప్రాధాన్యత లేని అనుబంధ సంఘాలకు పరిమితం చేస్తూ, ప్రాముఖ్యత వున్న అన్ని ప్రధాన పదవులలో అగ్ర వర్ణ, శూద్ర అగ్ర కులాలే పదవులు పొందడం నిజం కాదా? ఈ రకమైన కుట్ర పూరిత రాజకీయాలకు మార్క్సిస్టు, కమ్యూనిష్టు పార్టీలు కూడా అతీతం కాదని ఒప్పుకుంటారా?

64 చట్టసభలలో స్త్రీలకు కల్పించే 33% రిజర్వేషన్లలో బిసి మహిళలకు ప్రాతినిధ్యం లేకుండా చేయడం అంటే దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ప్రజల రాజకీయ, జీవితాన్ని బలిపెట్టే కుట్రలో భాగం కాదా?

65 పీడించేవారే పీడనకు గురి అవుతున్న ప్రజల పక్షాన మాట్లాడే వేదికలకు నాయకత్వం వహించడం రాజకీయ కుట్ర కాదా? బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలం అగ్రకులాల కుట్రల ఫలితంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలు వెనుకబడి వున్నాయి. ఈ వెనుకబాటు గురించి అగ్రవర్ణ, అగ్రకుల నాయకులు మాట్లాడటం హాస్యాస్పదం కాదా?

66 మెజారిటీ జనాభా ఉన్న ఎస్‌సి ఎస్‌టి బిసి కులాల ప్రజలు అతి తక్కువ జనాభా ఉన్న వారికి ఓట్లు వేసి గెలిపిస్తున్నారు. ఇలా చేయడం వల్ల దళిత బహుజనులు తమ కులాల రాజకీయ ప్రాతినిధ్యం నిరంతరం కోల్పోతున్నారన్న వాస్తవాలను చెప్పి దళిత బహుజనులను ఎడ్యుకేట్ చేయరా మీరు?

67 ఎన్నటికీ సాధ్యం కాని సమసమాజం, వర్గ పోరాటం వంటి సిద్ధాంతాలను అడ్డం పెట్టుకొని, పార్టీలు ఏర్పాటు చేసుకుని తమ కులాల చైతన్యం కోసం బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల యువతను చావుకు దగ్గర చేయడం, తమ జెండాలు మోసే కూలీలుగా వాడుకోవడం, ఇన్‌ఫార్మర్ల పేరుతో పాశవికంగా చంపడం వంటి చర్యలు అగ్రవర్ణ, శూద్ర అగ్రకుల కుట్రలు కావా? మార్క్సిస్టులు చెప్పే సమసమాజం, వర్గ పోరాటం, విముక్తి బ్రాహ్మణిజం ప్రభోదించే ముక్తి, స్వర్గం, మోక్షం అనేవి ఒకే ఆధిపత్య భావజాలంలో భాగం కాదా?

68 దళిత బహుజన వైద్యశాస్త్రానికి ప్రతీకైన ప్రకృతి వైద్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ సామ్రాజ్యవాదుల అల్లోపతిని ప్రోత్సహించడం కుట్ర కాదా? అల్లోపతి వైద్యం పుట్టక ముందు సమాజాలు బతుకలేదా?

69 స్వతంత్ర్యం సిద్ధించి ఇన్నాళ్లైనా ప్రజలకు కనీస వైద్య సదుపాయాలు అందించలేని రాజకీయ అసమర్థత, కార్పొరేట్ ఆసుపత్రుల మాయాజాలం మీ 'విజ్ఞాన' సంఘం కళ్లకు కనపడదా?

70 నేటికీ కనీస అవసరాలు కూడా సమకూర్చుకోలేని దళిత బహుజనులు రక్తం, కిడ్నీలు, వంటి శరీర అవయవాలు అమ్ముకుంటున్న దైన్య స్థితి, వీటి వెనుక వున్న రాజకీయ అదృశ్య హస్తాల మాటేమిటి?

71 ఉబ్బసం (అస్తమా) వంటి అనేక దీర్ఘ కాలిక రోగాలను తగ్గిస్తామని ప్రచారం చేసి ఏమాత్రం ప్రయోజనం లేని మందులు సరఫరా చేస్తూ ప్రజాధనం కొల్లగొట్టిన డాక్టర్లు, ఫార్మాస్యూటికల్ కంపెనీల నుంచి ప్రజల డబ్బును తిరిగి రాబట్టే తెగువ మీకుందా?

72 ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన వైద్య శాస్త్రం, డాక్టర్లు బడా మందుల కంపెనీలతో కుమ్మక్కై రోగాలు మరింత తిరగబెట్టేట్లు చేసి దోచుకోవడాన్ని నిలదీయాలని మీకు అనిపించదా?

73 కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రులన్నీ అగ్రవర్ణ శూద్ర అగ్రకులాల ఆధీనంలో వుండటం వాస్తవం కాదా? బిసి, ఎస్సి, ఎస్టి కులాలు గవర్నమెంటు ఆసుపత్రులకు పోకుండా తమ మీడియా ద్వారా భయభ్రాంతులకు గురిచేసి ప్రైవేట్ ఆసుపత్రులకు బీద రోగులను మళ్ళించి డబ్బు దండుకునే కుట్రను బహిర్గతం చేయగలరా?

74 పసిపిల్లలు తాగే పాల దగ్గరనుంచి ప్రతి నిత్యావసర వస్తువులో కల్తీ జరుగుతున్నది. వీటి వలన ప్రజలు ఎన్నో రకాల రోగాల బారిన పడుతున్నారు. కల్తీని నిరోధించి, ప్రజలు అప్రమత్తంగా వుండేటట్లు ఎడ్యుకేట్ చేస్తున్నారా?

75 అగ్రవర్ణ, అగ్రకులాలకు చెందిన కంపెనీలు నిత్యం బడుగు జీవితాలలోకి కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయి. కాలుష్యాన్ని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే ప్రయత్నం చేశారా?

76 స్వతంత్రం సిద్ధించి ఇన్నేళ్ళైనా నేటికీ భూమి అధిక మొత్తం అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల కబ్జాలో వుండటం వాస్తవం కాదా?

77 భూమిపై గుత్తాధిపత్యం వున్న అగ్రకులాలే రాజకీయాన్ని రాజకీయ అధికారంతో భూమి కేంద్రంగా చేసుకుని బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించుకుంటూ, సబ్సిడీలు కేటాయిస్తూ తమ అనుకూలమైన జీవోలను తయారు చేసుకోవడం వాస్తవం కాదా? స్వయం పోషకాలైన జనాభాలో సగానికిపైగా వున్న చేతి వృత్తులు, కులవృత్తులను తొక్కి పెట్టి భూమి అంటే పరోక్షంగా అగ్రకులాలే కాబట్టి వీరి సంక్షేమం కోసమే పథకాలు రూపొందించడం శూద్ర అగ్రకులాల కుట్రలో భాగం కాదా?

78 తెలంగాణలో జరిగిన నిజాం వ్యతిరేక పోరాటంలో నిజాం గవర్నమెంట్‌కు అత్యధికంగా ఆదాయం కల్లుమీద వచ్చేది. పన్నుల నిరాకరణ నెపంతో తాటి చెట్లను,గెలలను నరికి వేయాలని పిలుపునిచ్చి, స్వయంగా తాటిచెట్టు ఎక్కి గెలలు నరికి వేయడం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఎలియాస్ సుందర రామిరెడ్డి ఎలియాస్ నెల్లూరు రెడ్డి శూద్ర అగ్రకుల అహంకారానికి నిదర్శనం కాదా? ఈ చర్యకు దళిత బహుజనుల వ్యతిరేకత చవిచూడటం వాస్తవం కాదా? గౌడ్ కులస్తుల సపోర్ట్ లేకపోతే సిపిఐ, సిపియం పార్టీలకు పునాదులు కదిలిపోవా?

www.eTelangana.org

79 తాటి,ఈత చెట్ల మీద ఆధాపడి జీవిస్తున్న గౌడ్ కులవృత్తిపై రాచరిక చట్టాలను నేటికీ అమలు చేస్తూ మూడు రకాల పన్నులు చేయడం మానవహక్కుల ఉల్లంఘన కాదా? స్వాతంత్రానంతరం రాచరిక చట్టాలు కొనసాగుతున్న ఏకైక వృత్తి గౌడ్ కుల కల్లుగీత కాదా? దేశంలోనే ఎలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి నోచుకోని బహుజన కుల వృత్తి యిదేనని మీకు తెలుసా?

80 ఫార్మా కంపెనీలు తయారుచేసే మందులు చట్టవిరుద్ధంగా సామాన్య ప్రజల మీద విష ప్రయోగాలు చేస్తున్నాయని తెలిసినా మీ సంఘాలకు చలనం లేదా?

81 రాజకీయ లబ్ధి కోసం మైనారిటీ రిజర్వేషన్‌లతో బిసి కులాలకు ముస్లింలకు వైరం సృష్టించి 'విభజించి పాలించు' అనే బ్రాహ్మణీయ, బ్రిటిష్ ఆధిపత్య కుట్ర కొనసాగింపు కాదా?

82 తెలుగునాట వేల ఎన్‌జిఒ లు పనిచేస్తున్నాయి. వీటిలో జనాభాలో సగానికి పైగా వున్న బిసి కులాల గురించి ఒక్క ఎన్‌జిఒ కూడా పనిచేయకపోవడం కుట్ర కాదా?

83 దళిత బహుజన కులాల వెనుకబాటుతనాన్ని ఆసరాగా మతం, సేవ ముసుగులో అగ్రవర్ణ, శూద్రఅగ్ర కులాలు ఎన్‌జిఒ లు యేర్పాటు చేసుకొని లబ్ధి పొందడం, నేషనల్, ఇంటర్ నేషనల్ ఫండింగ్ ఏజెన్సీల మీద వీరిదే గుత్తాధిపత్యం నిజం కాదా?

84 గౌడ్ కులాన్ని సమూలంగా నాశనం చేయాలనే కుట్రలో భాగంగా 'కల్తీ' పేరుతో అణచివేయడం, వృత్తిదారుల బాగుకోసం ఏపార్టీ అధికారంలోవున్నాఒక్కజిఒ నుకూడా అమలు

చేయకపోవడం, కొన్ని జిల్లాల్లో కల్లు మీద అగ్ర కులాలు ఆధిపత్యం చేయడం, వీరే కల్తీకి మూల కారకులు కావడం వాస్తవం కాదా?

85 పోతులూరి వీరబ్రహ్మం,వేమన,సాయిబాబా (బ్రాహ్మణులు కుట్రతో 'సాయిరాం' గా మార్చారు) వంటి బ్రాహ్మణ వ్యతిరేక,మానవతావాదుల ప్రభోదాలను బ్రాహ్మణీకరించి అణచివేసిన చారిత్రక కుట్రను ప్రజలకు చెప్పగలరా?

86 నిషేధం విధించినా ఏరులై పారుతున్న ఛీప్ లిక్కర్ వల్ల నిత్యం ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఛీప్ లిక్కర్ ఎదుర్కొని, రూపుమాపే ధైర్యం మీకుందా?

87 కూల్ డ్రింక్స్‌లో ప్రమాదకరమైన రసాయనాలు కలుపుతున్నారని తెలిసినా మీ సంఘాలు నిద్రపోతున్నాయా? లేక మీ అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల ఆధ్వర్యంలో వున్నాయనా మౌనం పాటిస్తున్నారు?

88 అమెరికా,ఇంగ్లండ్,యూరప్ వంటి దేశాలు నిషేధించిన మందులను మన దేశంలో అమ్ముతున్నారు. ఇలాంటి మందులు (టాబ్లెట్స్, యింజెక్షన్స్) వలన ప్రజల ఆరోగ్యం మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయి. కొత్తగా తయారైన ఎయిడ్స్ మందులను బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల ప్రజల మీద ప్రయోగిస్తున్నారు. ఇలాంటి పరిణామాల మీద విజ్ఞానం అవసరం లేదా?

89 ఆకలిచావులు, చేనేత వృత్తిదారుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయి. ఇలాంటి హేయమైన సంఘటనలకు బలి అవుతున్న వారంతా బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల వారు కాబట్టే మీరు నోరెత్తడం లేదా?

www.eTelangana.org

90 బాల కార్మికులు, స్కూల్ డ్రాప్‌అవుట్‌లు నూటికి తొంభై శాతం బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాల వారు కాదా? చదువుకు దూరమైన వారిలో అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల వారు ఎంతమంది వున్నారో లెక్కలు తేల్చి మీ నిజాయితీని నిరూపించుకోగలరా?

91 ఏజెన్సీ ప్రాంతాలలో సహజ వనరుల మీద, ఆదివాసీ స్త్రీలపై అత్యాచారాలు, వైద్యం అందక మరణాలు నిత్యం జరుగుతున్నాయి. ఈ రకమైన సాంఘిక దురాచారాలు, మానవహక్కుల గురించి మీరు ఎందుకు పనిచేయరు? ఆదాయం లేదనా? మీ వైఖరి ఏమిటో తేలిపోతుందనా?

92 కల్తీ పత్తి, వరి వంటి వ్యవసాయ విత్తనాలు అమ్ముతూ తెలంగాణ రైతులను నిలువునా కూల్చి వేస్తూ, చావులకు కారకులౌతున్న కుట్రదారుల సంగతేమిటి?

93 నగరాలు, పట్టణాలలో బిక్షాటనకు కారణాలు ఏమిటి? వీరిలో అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల వారు ఎంతమంది వున్నారు?

94 అనాదిగా బెస్త, బంటుతో పాటు కొన్ని బిసి కులాలు చేపలు పట్టే కులవృత్తిని నిర్వర్తిస్తున్నాయి. అయితే 'మత్స్యకారులు' అనే నెపంతో అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాలు చెరువులు, సముద్ర తీర ప్రాంతాల మీద ఆధిపత్యం చెలాయించడానికి కారకులు ఎవరు?

95 'పరిశుభ్రత, ఆరోగ్యం' పేరుతో (పంది మురికి వున్న ప్రదేశానికి పోతుందే తప్ప, శుభ్రమైన ప్రాంతాన్ని అపరిశుభ్రం చేయదనేది కనిపించే సత్యం)నల్ల పందుల పెంపకాన్ని, తద్వారా ఎరుకల జాతిని అంతం చేసే కుట్రలో భాగం కాదా? ఈ నెపంతోనే శూద్ర అగ్ర కులాల ఆధ్వర్యంలో తెల్లపందులను పెంచే ఆధిపత్య ధోరణికి మూలకారణాలు వెతకాల్సిన అవసరం లేదా? నలుపు, తెలుపు రంగుల మధ్య వివక్ష జాత్యహంకారం కాదా?

96 రాష్ట్రంలో ఫ్లోరోసిస్ బారిన పడి వేల మంది పుట్టకతోనే అంగవైకల్యానికి గురౌతున్నారు. మరీ ముఖ్యంగా తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో యీ సమస్య వలన అణగారిన కులాలు జీవించే కనీస అర్హతను కోల్పోతున్నారు. దీనికి కారణం రాజకీయ అధికారం, ఆధిపత్యాన్నికొనసాగిస్తున్న శూద్ర అగ్ర కులాల నిర్లక్ష్యం కాదా? మీ సంఘాలు యీ సమస్య మీద మీటింగ్‌లు, ప్రచారానికే పరిమితం కాలేదా?

97 అవినీతి, లంచం పేరుతో బిసి,ఎస్‌సి,ఎస్‌టి కులాల అధికారులు, వుద్యోగులనే బలిపశువులను చేసి దాడులు చేయడం అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల కుట్ర కాదా?

98 ప్రభుత్వ కార్యక్రమాలు,శంకుస్థాపనలు ఒక్క హిందూమత బ్రాహ్మణుల పూజలతో ప్రారంభించడం, సాటిమతాల వారిని నిర్లక్షం చేయడం, అవమానించడం కాదా?

99 సిపిఎం బ్రాహ్మణ నాయకుడు బిసి కులాలకు రిజర్వేషన్‌లు అవసరం లేదని చెప్పడం మనుధర్మ ఆలోచన కాదా? జనాభాలో 56 శాతం పైగా వున్న బిసిల వ్యతిరేక ప్రకటన మీద మీ వైఖరి ఏమిటి?

www.eTelangana.org

100 తెలంగాణ ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో జరుగుతున్న జాప్యానికి కారణమైన అగ్రకుల పాలకపక్షాల కుట్రను ప్రజలకు చేప్పే దమ్ము మీ వేదికకు వున్నదా?

101 'జన విజ్ఞాన వేదిక'లో అగ్రవర్ణ, శూద్ర అగ్ర కులాల ఆధిపత్యం కొనసాగడం వాస్తవం కాదా? మీ వేదికలో ఏయే ప్రాంత, వర్ణ, కులాల వారు ప్రధాన నాయకత్వ స్థానంలో వున్నారో బయట పెట్టగలరా?

కృతజ్ఞతలు :

డా. అంబటి సురేంద్ర రాజు, కె.కృష్ణమూర్తి, నూతన్, ఎ.దుర్గాప్రసాద్, కొత్త శివమూర్తి, బుడిగ సైదులు గౌడ్,దాసగాని చిత్తరంజన్ గౌడ్, చెగువేరా, మద్ది శ్రీధర్, దివాకరుని కృష్ణమోహన్ శర్మ, కోల వెంకటేశ్వర్లు గౌడ్, రణదివె గౌడ్, జాజుల శ్రీనివాస్ గౌడ్, ఈడిగ ఆంజనేయులు గౌడ్

తూళ్ల దేవేందర్ గౌడ్-మాజీ హోం శాఖ మంత్రి, మధు యాస్కి గౌడ్-ఎంపి, అంజన్ కుమార్ యాదవ్-ఎంపి, మాచర్ల జగన్నాథం గౌడ్- (మాజీ ఎమ్మెల్యే)

ర్యాగ కృష్ణయ్య గౌడ్(ఆర్.కృష్ణయ్య) రాష్ట్ర అధ్యక్షులు,బిసి సంక్షేమ సంఘం, శంకర్ గౌడ్ (బిఎస్‌పి), విజిఆర్ నారగోని గౌడ్ (రాష్ట్ర అధ్యక్షులు, బిసి ఐక్య సంఘర్షణ సమితి) బి.ఎస్.ఎ స్వామి గౌడ్(రిటైర్డ్ హైకోర్ట్ జడ్జి)ఉయ్యూరు కృష్ణమూర్తి గౌడ్ ,డా.బద్దం రాజ్‌కుమార్ గౌడ్(ఒయు), పల్లె లక్ష్మణ్ గౌడ్ (అధ్యక్షులు,గౌడ్ హాస్టల్), బూరుగుల నరేందర్ గౌడ్ (సిటిజీరాక్స్,నల్లకుంట) సైంటిస్ట్‌లు,విద్యావేత్తలు,బిసి సంఘాలు, గౌడ్ సంఘాలు, దళిత బహుజన సంఘాలు

చేవమందు పంపిణీకి సహకరించిన అన్ని ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంఘాలు

www.eTelangana.org

ఈ పుస్తకాన్ని 18 మందికి ఉచితంగా పంచిన వారికి ఎల్లమ్మ, గంగమ్మ, మంకాళమ్మ, ఈదమ్మ, మైసమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మతల్లి, సమ్మక్క- సారక్క, కాటమయ్య, జాన్‌పహడ్ సైదులు, లింగమయ్య, లతీఫ్‌సాహెబ్, కొమురెల్లి మల్లన్న, వేములవాడ రాజన్న,బీబీ నాంచారమ్మ వంటి దేవతలు,వీరులు ఆయురారోగ్యాన్ని, సిరి సంపదలను యిచ్చెదరు.

కావున 18 పుస్తకాలు ఉచితంగా తోటి వారికి పంచి దేవతల దీవెనలు పొందండి.

www.eTelangana.org